మహబూబాబాద్
సోమవారం 16 అక్టోబర్ 2023



## రైతులకు ఆత్మబంధువు కేసీఆర్



నడికూడ : గతంల ఏ నాయకుడు రైతుల గోస పట్టించుకోలె. తెలంగాణ వచ్చినంక కేసీఆర్‌తోనే మా బాధలు తీరినయి. రైతుబంధు, రైతుబీమా ఇస్తాండు. వ్యవసాయానికి పుష్కలంగా నీళ్లు వచ్చేటట్లు చేసిండు. 24గంటలు కరెంటు ఉచితంగా ఇస్తాండు. ఎకరానికి ఇంత పెట్టుబడి ఇయ్యాలన్న సోయి ఆనాడు ఏ నాయకుడికి పట్టలేదు. కేసీఆర్ సారు ప్రభుత్వం వచ్చినంక ఎకరానికి రూ.10వేలు ఇచ్చిండు. ఇప్పుడు పెరిగిన ఖర్చులను చూసి ఏడాదికి రూ.16వేలు ఇస్తామని ప్రకటించిండు. రైతుల గురించి ఇంతగా ఆలోచించిన నాయకుడిని ఇంత వరకు చూడలె. రైతులకు ఆత్మబంధువు కేసీఆర్.

**- తాళ్ల రవి, రైతు, నడికూడ**

## పేదలకు భరోసానిచ్చేలా మేనిఫెస్టో..



వర్ధన్నపేట : ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో నిరుపేద కుటుంబాలకు భరోసానిచ్చేలా ఉన్నది. తెల్లరేషన్ కార్డు ఉన్న పేదలకు రూ.5 లక్షల బీమా వర్తింప చేయడం సంతోషంగా ఉంది. పేద కుటుంబాలు జీవిత బీమా పాలసీలు కట్టుకోవడం కష్టంతో కూడుకున్న పని. కానీ, ప్రభుత్వమే పాలసీ చేయించి రూ.5లక్షల వరకు బీమా వర్తించేలా నిర్ణయం తీసుకోవడం బాగున్నది. అంతేకాక పేద కుటుంబాలకు సన్నబియ్యం ఇవ్వడం కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీనికి తోడుగా నిరుద్యోగ యువతకు బ్యాంకు రుణాలు, బీసీబంధు కొనసాగిస్తామని చెప్పడం.., పింఛన్ల పెంపు మంచి నిర్ణయాలు. ఈ మేనిఫెస్టోతో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం.

**- దుస్స రాజేందర్, వర్ధన్నపేట.**

## మాట నిలబెట్టుకునే వ్యక్తి కేసీఆర్



హసన్‌పర్తి : ఎన్నో ఏండ్ల నుంచి వ్యవసాయం చేస్తున్న. ఎన్నడూ కడుపు నిండ తిన్నది లేదు. అప్పుల పాలై భూమి పడావుపడేది. కేసీఆర్ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి రైతుబంధు కింద పెట్టుబడి సాయం రూ.10వేలు ఇస్తున్నడు. ఉచిత కరెంటు, రైతుబీమా, పంటలకు గిట్టుబాటు ధర ఇస్తానని చెప్పి.., ముఖ్యమంత్రిగా గెలిచినంక మాట తప్పకుండ అన్నీ అమలు చేసిండు. రైతులను ఆదుకున్న దేవుడు కేసీఆర్. ఇప్పుడు మల్ల గెలిస్తే రైతులకు ఎకరాకు రూ.16 వేలు, రైతు చనిపోతే ఆ కుటుంబానికి రూ.5 లక్షలు, రూ.400కే గ్యాస్, ప్రతి ఇంటికీ సన్నబియ్యం ఇస్తామని ప్రకటించిండు. ఆరోగ్య శ్రీ పథకం పరిమితిని రూ.15 లక్షలకు పెంచిండు. కేసీఆర్ మాట ఇస్తే తప్పే వ్యక్తి కాదు. మల్లా ముఖ్యమంత్రిగా గెలిపించుకొని రుణం తీర్చుకుంటాం.

**-పోగుల శివయ్య, రైతు, జయగిరి, హసన్‌పర్తి మండలం**

## కేసీఆర్ బీమా.. ఇంటింటికీ ధీమా



కమలాపూర్ : ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో బాగుంది. అన్ని వర్గాలకు ఉపయోగపడేలా పథకాలు ఉన్నాయి. కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికీ ధీమా ఇవ్వనుంది. ఇంటి పెద్ద చనిపోతే ఆ కుటుంబం ఇబ్బంది పడకుండా బీమా కింద రూ.5 లక్షలు ప్రకటించారు. కేసీఆర్ మాట ఇస్తే అమలు చేస్తడనే నమ్మకం ఉంది. రైతుల కోసం, మహిళల కోసం, విద్యార్థుల ఉన్నత చదువుల కోసం, మైనార్టీల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారు. మళ్లీ కేసీఆర్ గెలవడం ఖాయం.

**- కొలిపాక రాజేందర్, కమలాపూర్**

## మహిళలంతా అండగా ఉంటరు..



నర్మెట : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలపై వరాల జల్లు కురిపించారు. ఇయ్యాల ప్రకటించిన మేనిఫెస్టోలో మాకు పెద్దపీట వేశారు. వంటగ్యాస్ ధరలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నరు. తెల్లరేషన్ కార్డు ఉన్న వారికి రూ.400కే సిలిండర్ ఇస్తామని ప్రకటించడం సంతోషకరం. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తున్నది. వంట గ్యాస్ ధరలు తగ్గితే మహిళలకు ఎంతో ఉపశమనం కలుగుతుంది. ఈ నిర్ణయం తీసుకున్న బీఆర్ఎస్‌ను రానున్న ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపిస్తాం. పేదలను అండగా ఉంటున్న బీఆర్ఎస్ సర్కారుకే మా మద్దతు ఉంటుంది.

**- బాలగోని సరిత, గృహిణి, వెల్దండ**

## దివ్యాంగులకు అండగా కేసీఆర్..



లింగాలఘనపురం : నాకు ముగ్గురు సంతానం. గీత వృత్తిని నమ్ముకొని కుటుంబాన్ని పోషించుకునేవాడిని. 2012లో నాకు తీవ్రమైన జ్వరం రాగా వైద్యుడి నిర్లక్ష్యంతో వైద్యం వికటించి ఒక కాలు చచ్చుబడిపోయింది. దీంతో గీత వృత్తి చేయలేకపోయాను. కూలి పనులు చేసుకుందామన్నా ఎవరూ పని చెప్పడం లేదు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చినంక మొదట నాకు దివ్యాంగుల పింఛన్ రూ.1500 వచ్చేవి. కేసీఆర్ దయతో ఇప్పుడు రూ.4016 వస్తున్నాయి. నాకు, నా కుటుంబానికి ఇవి ఎంతో ఆసరా అవుతున్నయి. ఈ ఎన్నికల మేనిఫెస్టోలో రూ. 6వేలు ప్రకటించడం ఎంతో ఆనందంగా ఉంది. కేసీఆర్ మా పాలిట దేవుడు. మళ్లీ ఆయనే రావాలి.

**-గంగదేవి లక్ష్మయ్య, దివ్యాంగుడు , లింగాలఘనపురం**



## కేసీఆర్ మా పాలిట దేవుడు

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ) : సీఎం కేసీఆర్ మా పాలిట దేవుడు. దివ్యాంగుల బాధలను అర్థం చేసుకున్న పాలకులు ఇప్పటి వరకు ఎవరూ లేరు. కేవలం రూ.500 పింఛన్ మాత్రమే ఇచ్చేవారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు మంచి రోజులు వచ్చాయి. రూ.500 ఉన్న పింఛన్‌ను రూ.4 వేలకు పెంచిండు. ఇప్పుడు ఎన్నికల మేనిఫెస్టోలో రూ.6 వేలు పెంచుతామని ప్రకటించిండు. నెలనెలా పింఛన్‌తోపాటు దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, వినికిడి పరికరాలు, మూడు చక్రాల వాహనాలు అందిస్తూ ఆసరగా నిలిచిండు. కేసీఆర్ పాలనలో మేము గౌరవంగా బతుకుతున్నం. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అండగా ఉంటాం. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించుకుంటం.

**- వంగ నర్సయ్య, దివ్యాంగుడు (భూపాలపల్లి)**



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పటాకులు కాల్చి సంబురాలు జరుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

- అన్ని వర్గాలను సంతృప్తి పరిచేలా బీఆర్ఎస్ ప్రణాళిక
- పేదలు, మహిళలకు పెద్దపీటపై సర్వత్రా హర్షం
- బీఆర్ఎస్ మేనిఫెస్టోను స్వాగతిస్తున్న సబ్బండ వర్గాలు
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా గులాబీ శ్రేణుల సంబురాలు
- పటాకులు కాల్చి, స్వీట్లు పంచిన నాయకులు, కార్యకర్తలు

# మేనిఫెస్టో సంబురం



కాజీపేట చౌరస్తాలో సంబురాలు జరుపుకుంటున్న గులాబీ శ్రేణులు



దంతాలపల్లిలో పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు



వరంగల్ ఎంజీఎం కూడలిలో డప్పుచప్పుళ్లతో నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



జనగామలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

*మహబూబాబాద్, అక్టోబర్15(నమస్తే తెలంగాణ): భారత రాష్ట్ర సమితి మేనిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. అన్ని వర్గాల వారిని సంతృప్తి పరిచేలా ఉందని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఆదాయం పెంచాలి... పేదలకు పంచాలనే విధానంతో తొమ్మిదన్నరేండ్లుగా పాలన సాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచింది. మన నిధులు మనకే అనే నినాదాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తూ రాష్ట్రంలోని ప్రతి ఊరును, బస్తీని సమగ్రంగా అభివృద్ధి చేసింది. ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధికి కొనసాగింపుగా సంక్షేమ పథకాలను మరింత విస్తృతం చేస్తూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ మేనిఫెస్టోను ప్రకటించారు. దీన్ని ముఖ్యంగా పేదలు, మహిళలు పూర్తి స్థాయిలో స్వాగతిస్తున్నారు. రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తామనడం, తెల్లకార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా అమలు చేస్తామనడంపై పేద వర్గాలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. వృద్ధాప్య, దివ్యాంగ పెన్షన్లు పెంచడం, రైతు బంధు కింద పెట్టుబడి సాయాన్ని పెంచుతామని పేర్కొనడంపై ఆయా వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. అర్హులైన మహిళలకు ప్రతి నెల రూ.3 వేల చొప్పున భృతి, పేద మహిళలకు రూ.400కు గ్యాస్ సిలిండర్, మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు నిర్మించనున్నట్లు మేనిఫెస్టోలో పేర్కొనడంపై నారీలోకం వేనోళ్ల పొగుడుతున్నది. ఆరోగ్యశ్రీ కింద వైద్యం కోసం అందించే మొత్తాన్ని రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షలకు పెంచడం, అగ్రవర్ణాల్లోని పేద పిల్లల చదువుల కోసం నియోజకవర్గానికో గురుకులాన్ని నెలకొల్పడం, ఉద్యోగుల సీపీఎస్‌పై అధ్యయన కమిటీని నియమించనున్నట్లు తెలపడంతో హర్షం వ్యక్తమవుతున్నది. అన్ని వర్గాలకు మరింత తోడ్పాటు అందించేలా ఉండడంతో సర్వత్రా చర్చ జరుగుతున్నది. మేనిఫెస్టోపై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబురాలు నిర్వహించారు. ప్రధాన కూడళ్ల వద్ద పటాకులు కాల్చారు. డప్పు చప్పుళ్లతో ర్యాలీలు తీశారు. ఊరూరా, వాడవాడనా బీఆర్ఎస్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు.*



నర్సంపేటలో సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు



హనుమకొండ కాళోజీ సెంటర్ వద్ద కార్యకర్తకు స్వీటు తినిపిస్తున్న కుడా చైర్మన్ సుందర్‌రాజ్



భూపాలపల్లిలో నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు



వరంగల్ అండర్ రైల్వే గేట్ ప్రాంతంలో సంబురాలు చేసుకుంటున్న మహిళలు



వరంగల్ శివనగర్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళలు



## కేసీఆర్ నా పెద్ద కొడుకు..

నర్సింహులపేట : నాకు కొడుకులు లేరు.. ముగ్గురూ బిడ్డలె. ఒక బిడ్డ మూగది. నా భర్త చచ్చిపోయి చాన్నాళ్లైంది. నాకు 75 ఏళ్లు ఉంటయి. గతంలో నేను నా బిడ్డ కూలికి పోతేనే బతుకుదెరువు. ఒక్కోసారి పని దొరక్క చాలా ఇబ్బందిపడ్డం. అప్పుడు ఉన్న సర్కారోళ్లు రూ.200 ఇస్తే ఎటూ సరిపోయికాదు. ఇప్పుడు కేసీఆర్ నా బిడ్డకు రూ.4వేలు, నాకు రూ. 2వేలు పింఛన్ ఇస్తున్నడు. మళ్ల గెలిస్తే పైసలు ఎక్కువ ఇస్తడని నా మరిది, చెబితే తెలిసింది. నాకు కొడుకు లేకున్నా పెద్ద కొడుకు లెక్క కేసీఆర్ నెలనెలా నౌకరీదారుడికి ఇచ్చినట్లు పింఛన్ ఇస్తున్నడు. ఇంత మంచిగా పైసలు ఇస్తున్న నా పెద్ద కొడుకును గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం.

**- గడ్డం సోమక్క, పింఛన్‌దారు, కొమ్ములవంచ**

## కేసీఆర్ సారే మళ్లీ రావాలె..



కృష్ణకాలనీ : మహిళల కోసం ఏ ఒక్క రాజకీయ నాయకుడు ఆలోచించలేదు. సీఎం కేసీఆర్ మా కోసం ఎన్నో మంచి పథకాలు తీసుకొచ్చిండు. ఇయ్యాల విడుల చేసిన మేనిఫెస్టోలో సౌభాగ్యలక్ష్మి పథకాన్ని ప్రకటించారు. అర్హులైన మహిళలకు నెలకు రూ.3 వేల ఆర్థిక సాయం ఇస్తామనడం చాలా సంతోషంగా ఉంది. మాది చాలా నిరుపేద కుటుంబం. నేను డిగ్రీ వరకు చదువుకున్న. మాకు ఇద్దరు పిల్లలు ఉన్నరు. కేసీఆర్ సార్ ప్రకటించిన సౌభాగ్యలక్ష్మి పథకం మాకు అండగా ఉంటుంది. కాంగ్రెసోళ్లు చాలా కాలం తెలంగాణను పాలించిండ్రు. కానీ, మహిళల కోసం ఒక్క పథకం తేలేదు. మళ్లీ కేసీఆర్ గెలిస్తేనే సౌభాగ్యలక్ష్మి పథకం వస్తుంది. నేను ఇంటింటికీ తిరిగి మహిళలందరికీ సౌభాగ్యలక్ష్మి పథకం గురించి తెలియజేస్త.

**- బానోత్ మోహనశ్రీ, పెద్దకుంటపల్లి, జయశంకర్ భూపాలపల్లి**

## రైతుల మేలు కోరే నాయకుడు కేసీఆర్

నర్సింహులపేట : 40 ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్న. రైతులను ఇంతలా ఆదుకున్న నాయకుడు లేడు. పార్టీలు లేవు. అప్పుల బాధతో కుటుంబం గడువక, పిల్లలను చదివించుకోలేక ఇబ్బందిపడుతున్నా నాడు ఎవరూ పట్టించుకోలె. తెలంగాణ ఏర్పాటైనంక సీఎం కేసీఆర్ రైతుల బాగోగులు చూస్తున్నడు. రైతుబంధు ద్వారా మొదట్లో ఎకరానికి రూ.8 వేలు, తర్వాత రూ.10వేలు, ఇప్పుడు రూ.12 వేలు ఇవ్వడంతోపాటు ఐదేళ్లలో రూ.16వేలు చేస్తామని ప్రకటించడు. మాట ఇస్తే నిలబెట్టుకుంటాడనే నమ్మకం మాకు ఉన్నది. ఇంత మంచిగా రైతులకు అండగా ఉంటున్న నాయకుడికి రుణపడి ఉంటాం. గతంలో పంటలు పండించాలంటే పెట్టుబడి కోసం వ్యాపారుల దగ్గరకు వెళ్లేవాళ్లం.. ఇప్పుడు అ తిప్పలు లేదు. నా బ్యాంకు ఖాతాలో డబ్బులు పడుతున్నయి. నాకు మూడున్నర ఎకరాల భూమి ఉన్నది.

**- పసుపులేటి వెంకన్న, రైతు, నర్సింహులపేట**



## సీఎం కేసీఆర్‌కు రుణపడ్డం..

దామెర : సీఎం కేసీఆర్ మాకు ఇస్తున్న పింఛన్‌ను రెండింతలు చేసిండు. ఆయనకు ఎంతో రుణపడి ఉన్నం. ఇప్పుడు ఇస్తున్న రూ.2016ను రూ.5016కు పెంచుతానని చెప్పి మాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిండు. దశలవారీగా ఇస్తమన్న కేసీఆర్ మాట ఇస్తే ఎనుకకు పోడు. కడుపున పుట్టిన కొడుకులకన్న ఎంతో ప్రేమగా మమ్మల్ని చూసుకుంటున్నడు. మా బాధల్ని అర్థం చేసుకొని ఆదుకుంటున్నడు. మందుల ఖర్చులు, ఇంటి ఖర్చులన్నీ సార్ ఇస్తున్న పింఛన్ డబ్బుల నుంచే ఖర్చు పెట్టుకుంటున్నం. మళ్లీ కేసీఆరే రావాలె.

**- కూకట్ల రాజమణి, వితంతువు(దామెర)**



## కేసీఆర్ బీమాతో ప్రజల్లో ధీమా

ములుగు, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ) : సీఎం కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో అందరికీ మేలు చేసేలా ఉన్నది. రైతుబీమా తరహాలో కేసీఆర్ బీమా పథకాన్ని అందించడం వల్ల ప్రజల్లో బతుకుపై ధీమా ఏర్పడుతుంది. ఆదాయం ఆర్జిస్తున్న గృహ యజమాని అనుకోకుండా మృతిచెందితే ఇంటిపై ఎంతో భారం పడుతుంది. బీమా వర్తిస్తే ఆ కుటుంబానికి ఎంతో అండగా ఉంటుంది. మన దేశంలో జీవిత బీమాపై ప్రజలకు అవగాహన తక్కువ. అవగాహన ఉన్న వారు కూడా పేదరికం, ఆర్థిక ఇబ్బందుల వల్ల బీమా చేసుకోరు. కేసీఆర్ ప్రకటించిన పథకం అమలైతే బీమా లేని కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుంది. ఈ పథకం దేశానికే దిక్సూచిలా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

**- పింగిలి నాగరాజు, ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ములుగు జిల్లా**

